

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,17 జులై 2025

8 పేజీలు


### ఆర్థిక అసమానతలు తొలగించడమే

# పీ4 ప్రధాన ఉద్దేశ్యం





- జిల్లాలో ఇంతవరకు 95 వేల బంగారు కుటుంబాలు గుర్తించాం
- 5181 కుటుంబాలకు మార్గదర్శకులు అండగా నిలబడ్డారు
- జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్

**ఏలూరు,మేజర్‌న్యూస్** :సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికంలేని సమాజాన్ని రూపొందించాలన్నదే పీ4 కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో బుధవారంజిల్లాలోని పారిశ్రామికవేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ4 కార్యక్రమం ఉద్దేశ్యాలను తెలియజేసి, అధికారులతో మంత్రి సమీక్షించారు.ఈసందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సమాజంలో 10 శాతంగా ఉన్న ధనవంతులు, అట్టడుగు స్థాయిలో ఉన్న 20 మంది నిరుపేదల జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు చేయూత నివ్వడమేపీ4 లక్ష్యమన్నారు. జిల్లాలో ఇంతవరకు 95వేల మంది బంగారు కుటుంబాలను గుర్తించా మని, వారిలో ఇంతవరకు 5181 కుటుంబాలకు మార్గదర్శకులు అండగా నిలబడ్డారన్నారు.పీ4 కార్యక్రమంపై మార్గదర్శకులపై ఎటువంటి

- తరువాయి 2లో..



### అక్రమ ఆక్రమణలు వెంటనే

# తొలగించాలి

– ఎమ్మెల్యే ,డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఆదేశం

**ఉండి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైనఉండిలో స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు బుధవారం పలు ఆక్రమణలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొండాడ మేజర్ డ్రైన్ ను ఆనుకుని ఉన్న మసీదు ప్రతినిధులు డ్రైనేజీ వెంబడి బాత్రూంలను నిర్మించుకున్నారని, వాటిని వెంటనే తొలగించాల్సిందిగా మసీదు ప్రతినిధులకు తెలియజేశారు.పక్కనే ఉన్న ఇరిగేషన్ స్థలంలో నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని రఘురామ కృష్ణంరాజును మసీదు ప్రతినిధులు కోరారు.

- తరువాయి 2లో..

## జిల్లా కలెక్టర్ నాగరాణికి సత్కారం



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఉద్యోగ బాధ్యత వృత్తి ధర్మాన్ని పాటిస్తే ప్రజా మన్నన అవార్డులు పొందగలుగుతామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.ఢిల్లీలో ఇటీవల వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ (ఒడిఒపి) అవార్డు అందుకున్న కలెక్టర్ నాగరాణిను

- తరువాయి 2లో..

## మాదక ద్రవ్యాల వినియోగం,విక్రయాలకు 20 ఏళ్ళ జైలు శిక్ష

- విద్యార్థులు భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు
- ఈగిల్ టీం ఐజి రవి కృష్ణ,ఐజి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆశ్రం వైద్య కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలను గురించి వైద్య విద్యార్థిని విద్యార్థుల కు ఆశ్రం వైద్య కళాశాలలో ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ ఈగిల్ టీం ఐజి రవికృష్ణ జిల్లాఎస్పీ కెప్రతాప్ శివకిషోర్ సమన్వయంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా ఆశ్రమ హాస్పిటల్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ చేబ్రోలు ఆశ్రం హాస్పిటల్ సీఈవో హనుమంతరావు,ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీలత అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ ప్రభుకుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనర్ధాలను గురించి మాదక ద్రవ్యాలు ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా వినియోగించేది చదువుకున్నవారు కావడం చాలా బాధాకరమైనటువంటి విషయమని చదువుకునే రోజులలో సరదాగా మొదలైనటు వంటి ఈ దుర అలవాట్లు వారి జీవితాలను ఆదపాతాలకు నెట్టి వేస్తాయని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు.అదనపు ఎస్పి అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని ఆశ్రం హాస్పిటల్ లో నిర్వహించడం,విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించడం అనేది చాలా ఉపయోగకరమైనటు కార్యక్రమ అన్నారు. ఈగల్ ఎస్పీనగేష్‌బాబు మాట్లాడుతూ

- తరువాయి 2లో..

## దివ్యాంగుడికి రూ.1లక్ష సహాయం ప్రకటించిన ఎమ్మెల్యే బాలరాజు





**మంగళగిరి/జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** కాళ్లులేని దివ్యాంగుడికి జిరాక్స్ షాప్ ఏర్పాటుచేసి ఉపాధి కల్పించేందుకు రూ. 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మానవత్వం చాటారు. బుధవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఓ దివ్యాంగుడి ఆవేదన విని చలించి ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలానికి చెందిన ఒక దివ్యాంగుడు కనీసం ఉపాధి లేక బ్రతుకు సాగించడం కష్టంగా ఉందని, రెండు కాళ్లులేని తాను సాయం కావాలంటూ ఎమ్మెల్యే బాలరాజు వద్ద అర్జీ పెట్టుకున్నాడు. దీనిని గమనించిన ఎమ్మెల్యే చిర్రిబాలరాజు చలించిపోయి జనసేనాని పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా లక్ష ఆర్థికసహాయం ప్రకటించారు.ఆడబ్బుతో జిరాక్స్ షాప్ ఏర్పాటు

- తరువాయి 2లో..

### లోకేష్‌ను కలిసిన

## మాజీ ఎమ్మెల్యే బండారు



**అమరావతి, నర్సాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఆర్.టి.జి శాఖమంత్రినారా లోకేష్‌ను మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసారు.అమరావతి ముఖ్యమంత్రి నివాసం లో కలిసిన మాధవ నాయుడుని నారా లోకేష్ నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై, ప్రాంత అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం యువగళం పాదయాత్ర విశేషాలను పొందుపరిచిన 'ది వాయిస్ ఆఫ్ పీపుల్ ' పుస్తకాన్ని నారా లోకేష్ మాధవ నాయుడుకి అందజేశారు.

# ఆర్థిక అసమానతలు తొలగించడమే పీ4 ప్రధాన ఉద్దేశ్యం

మొదటిపేజీ తరువాయి

ఒత్తిడి లేదని, వారికి వారు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు.రాష్ట్ర అభివృద్ధిపై మంచి విజన్ కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో రూపొందించిన విజన్-2020 ఫలాలను ఇప్పుడు మనం ప్రత్యక్షంగా చూస్తున్నామని, అదేవిధంగాస్వర్ణాంధ్రప్రదేశ్2047 సాధనకై విజన్ యాక్షన్ ప్లాన్ ను సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా మొదటి స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పీ4 కార్యక్రమంలో సర్వే నిర్వహించి 99 వేల 905బంగారు కుటుంబాలను గుర్తించామని, ఇంతవరకు 129 మార్గదర్శకులు గుర్తించి 5181 కుటుంబాలకు మార్గదర్శకులు అండగా నిలబడ్డారన్నారు.జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సమాజంలో పేదరిక నిర్మూలనకు రాష్ట్రముఖ్యమంత్రి ప్రారంభించిన పీ4 కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ సేవా దృక్పథంతో ఉన్న ధనవంతులకు పేదల జీవితాలను మార్చి, బంగారుమయం చేయాలనే సేవా దృక్పథం కలిగిన ధనవంతులకు పీ4కార్యక్రమం పెద్ద అవకాశమన్నారు.శాసనసభ్యులు సొంగారోషన్ కుమార్ మాట్లాడుతూ తననియోజకవర్గంలో పారిశ్రామికవేత్తలను మార్గదర్శకులుగా గుర్తించి వారి సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ పీ4 కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేదల జీవన ప్రమాణాల స్థాయి మెరుగుపడుతుందన్నారు.ఈ సందర్భంగా బుట్టాయిగూడెంలో వెదురుతో హ్యాండీక్రాఫ్ట్ తయారు చేసే గిరిజనులను అడవిలో వెదురు పొందిందేందుకు ఆటంకాలు కలిగిస్తున్న అటవీ శాఖాధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బి.స్మరణరాజ్, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్,ఎం.వి.రమణ,ఆర్టీసి నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ యూనిట్ల కార్యాలయాల సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ ఆక్రమణలు వెంటనే తొలగించాలి

మొదటిపేజీ తరువాయి

అదేవిధంగా అరుంధతి పేట నుంచి రైల్వే స్టేషన్‌కి వెళ్లే రహదారిలో డ్రైనేజీ శాఖకు చెందిన స్థలాన్ని కొంతమంది ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్నారని వాటిని వెంటనే తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులను రఘురామ కృష్ణంరాజు ఆదేశించారు. అనంతరం ఉండి సంత బజారులో ఉన్న రైతు బజార్ ను పరిశీలించి ఉండిలో ఉన్న మాంసం దుకాణం దారులు అందరూ ఈ రైతు బజారు ప్రాంతంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, పంచాయతీ ఆదేశాలను ధిక్కరించి ఎవరైనా రోడ్ల వెంబడి మాంసం దుకాణాన్ని ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్లపై ఉన్న దుకాణాల్లో మాంసాన్ని వేలాడదీస్తుంటే రోడ్ల పైన వెళ్లే వాహనాలకి చెలరేగిన దుమ్ము ధూళి ఆ మాంసం పైకి చేరడంతో వాటిని తిని ప్రజలు రోగాలబారినపడుతున్నారన్నారు. ప్రతి మాంసం దుకాణ దారుడు పంచాయతీ వద్ద నుంచి స్టాంపింగ్ వేయించుకుని విక్రయాలు జరపాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో కొత్తపల్లి నాగరాజు, ఉండి మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు, డిసి చైర్మన్ తోట ఫణి బాబు, వైస్ చైర్మన్ మంతెన సాయి లచ్చిరాజు, క్లస్టర్ ఇంచార్జ్ జీవి సత్యనారాయణ, కందుల రాధా శ్రీనివాస్ బలరాం, నాయకులు కిన్నెర వెంకన్న, కర్రి శ్రీనివాస్, మజ్జి కృష్ణ ప్రసాద్, నల్లా వల్లి, కునుకు శ్రీనివాస్, కరిమెరక సత్తి పండు, పలు శాఖలకు చెందిన అధికారులు ఉన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాలకు 20 ఏళ్ళ జైలు శిక్ష

మొదటిపేజీ తరువాయి

మాదక ద్రవ్యాల వినియోగములో ఉన్నత విద్యను అభ్యసించే వారి ఎక్కువగా మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, ఎక్కువగా స్ట్రెస్ కు ఫీలైనటు వంటి వారు ఆ స్ట్రెస్ నుంచి తప్పించుకోవడం కొరకు మత్తు పదార్థాలు వినియోగానికి అలవాటు పడుతున్నారని ఏమైనా సమాచారం ఉంటే 1972కు సమాచారం అందించాలని కోరారు.

జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ వైద్యులు ప్రాణాలను రక్షించడం కొరకు ఉపయోగించేది ఔషధము అని, కానీ డ్రగ్స్ అనేవి రెండు రకాలు ఉన్నాయని ఒకటి ప్రాణాలు నిలబెట్టేదైతే మరొకటి ప్రాణాలను పోగొట్టేది అని అన్నారు. రేంజ్ ఐజి జి.వి.జి.అశోక్ కుమార్ మాట్లాడుతూ ఏలూరులో ఆశ్రమ హాస్పిటల్ లో విద్యా బోధన చాలా డిస్ప్లిన్ గా ఉంటదని ఇప్పటి వరకు ఎటువంటి రిమార్కులు ఈ కాలేజీ పై లేవని, ఈ కాలేజీలో చదవడం అంటే భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఇటు వంటి కాలేజీల్లో చదువుతున్న సమయాలలో మీకు స్వేచ్ఛ ఎక్కువ ఉంటుందని, క్రమశిక్షణ ఎక్కువవటం వలన ఎటువంటి అలవాట్లకు లోను కారని తెలిపారు.

ముఖ్యఅతిథిగా హాజరైన స్టేట్ ఈగల్ టీం ఐజి రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులతో మాట్లాడుతూ వారికి ఒక చిన్న పిట్ట కథ ద్వారా ఏది చేయాలి ఏది చేయకూడదు అనే విషయాన్ని గురించి తాబేలు కుందేలు కథను గురించి స్పష్టంగా తెలియ చేసినారు, మంచి స్నేహితులు వలన కలిగేటువంటి ఉపయోగాలను గురించి, చెడు స్నేహాల వలన కలిగేటువంటి అనర్థాలను గురించి చాలా వివరముగా తెలియచేశారు.

మాదక ద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలను గాని చేసేటటువంటి వారిపై చట్టం 10 సంవత్సరాల నుంచి 20 సంవత్సరముల వరకు శిక్షలను విధించడం జరుగుతుందని, ఎవ్వరైనా ఒక మనిషిని హత్య చేస్తే 14 సంవత్సరాలు మాత్రమే శిక్షలు విధించేటటువంటి చట్టాలను మరింత కఠిన తరంగా చేసి మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా చేసే వారిపై 20 సంవత్సరాలు వరకు జైలు శిక్ష విధించడం అంటే మాదక ద్రవ్యాల వలన సమాజానికి కలిగేటువంటి నష్టాన్ని గురించి ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు డ్రగ్స్ వద్దు అనే నినాదంతో నవ సమాజం నిర్మాణం కొరకు వైద్య విద్యార్థిని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రం హాస్పిటల్ ఎండి రతీ దేవి,అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ ప్రభు కుమార్,డిఎస్పీ డి శ్రావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ నాగరాణికి సత్కారం

మొదటిపేజీ తరువాయి

పెద అమిరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, వెంకటేశ్వరస్వామి దేవస్థాన అధ్యక్షులు కంతేటి వెంకటరాజు అభినందించి సత్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 7 ఉత్పత్తుల్లో పగో జిల్లాలోని నరసాపురం క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్‌కు ఓడిఓపి అవార్డు లభించడం గొప్ప విశేషమని వారు అన్నారు. దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 8 జౌళి చేతి ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్ లోని పగోజిల్లా నరసాపురం లేసుకు భౌగోళిక సూచిక గుర్తింపు లభించిందని, అంతర్జాతీయ వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ నాగరాణి పాల్గొని నరసాపూర్ క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కు కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చేతులు మీదుగా (జిఐ) సర్టిఫికేట్‌ను అందుకున్నారని అన్నారు.

# దివ్యాంగుడికి రూ.1లక్ష సహాయం ప్రకటించిన ఎమ్మెల్యే బాలరాజు

మొదటిపేజీ తరువాయి

చేసి, సుస్థిర ఉపాధి వచ్చేలా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషతో ఫోన్‌లో మాట్లాడి ఆ దివ్యాంగుడికి మరింత సహాయం అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన కార్యదర్శి గద్దమణుగు రవికుమార్ పార్టీ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

# 40,41,42 డివిజన్‌లలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం





ఏలూరు,మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ఏలూరు నగరం 40,41,42 డివిజన్‌లలో తుమరాడ స్రవంతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి మామిళ్లపల్లి జయప్రకాష్(జేపీ) పాల్గొన్నారు. స్థానిక నాయకులు కొప్పుల రంగబాబు, యుగంధ ర ప్రసాద్ , సాగు శ్రీను,దాసరి ప్రసాద్ , నక్క సూరి బాబు ,మహేష్, బత్తుల సతీష్, ఉమ శంకర్,నగర అధ్యక్షులు గుడిదేశి శ్రీనివాస్ , రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్ బాబు , జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నెరసు చిరంజీవి , నగర బీసీ సెల్ అధ్యక్షులు కిలాడి దుర్గారావు, దాసరి రమేష్, కొల్లిపాక సురేష్ ,సాయి,రాష్ట్ర వాణిజ్య సెల్ ప్రధాన కార్యదర్శి జిఎంఆర్,యూత్ నాయకులు దాలి వెంకటేష్, సాయి ప్రదీప్,బండ్లమూడి సునీల్ , బసవ సత్యనారాయణ,తులసి వర్మ ,స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు. సమావేశం జయప్రదం చేశారు.

# ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం కలిగించిన దంపతులపై చర్యలు తీసుకోవాలి..

**- జిల్లా కలెక్టర్‌కి పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు**



ఏలూరు,మేజర్‌న్యూస్: కాకర్ల వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిగా ముఖ్యంగా న్యాయశాఖలో ఉద్యోగి అయినప్పటికీ, ఆయన భార్య వెంకట దుర్గ వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నట్లుగా ప్రభుత్వ అధికారులను నమ్మించి మోసగించి, రేషన్ కార్డు,డ్వాక్ర గ్రూపులో చేరటం, ఇంటి స్థలం ఇందిరమ్మ ఇల్లు తీసుకుని షుమారు 10 లక్షల రూపాయలు పైబడి నిరుపేదలకు చెందవలసిన ప్రభుత్వ సొమ్మును స్వాహా చేశారని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వికి ఆల్ ఇండియా దళిత్ రైట్స్ ఫోరం జనరల్ సెక్రటరీ దాసరి వందన జీవన్ శ్యామ్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు.ఆ దంపతులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని,సర్వీసు నిబంధనలను అనుసరించి క్రమశిక్షణ చర్యలలో భాగంగా కాకర్ల వెంకటేశ్వరరావు పెన్షన్ నిలుపుదలచేయాలని కోరారు.వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారని,వారి వార్షిక ఆదాయం రూ.12వేలు అని వీరు అసత్యాలు చెప్పి ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం కల్పించారని పేర్కొన్నారు.నైతిక ,న్యాయపరమైన అంశాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వాన్ని మోసంచేసిన కాకర్ల వెంకటేశ్వరరావు ఆయన భార్య వెంకటదుర్గ దంపతులపై పూర్తిస్థాయి విచారణ చేసి, ఆ దంపతులపై క్రిమినల్ చర్యలు తీసుకొని, అక్రమ మార్గాలలో మోసపూరితముగా దోచుకున్న నిరుపేదలకు చెందాల్సిన షుమారు 10 లక్షల రూపాయలు పైబడిన ప్రభుత్వ సొమ్మును ఆ దంపతులనుండి రాబట్టాలని జీవన్ శ్యామ్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

# బిషప్ జాన్ ఎస్‌డీ రాజుకు ఘన సత్కారం



ఏలూరు,మేజర్‌న్యూస్: రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ చర్చిస్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బిషప్ జాన్ ఎస్‌డీ రాజును ఐసియం సంఘాల పాస్టర్లు,ఉపాధ్యాయులు బుధవారం స్థానిక ఐసియం కాంపౌండ్‌లో ఘనంగా సత్కరించారు.డా.యస్ చర్చిల్ డేనియల్,డా.యస్‌జాన్‌లియో,ఆర్.రవి కుమార్, రెవ.డి.యోబు,రెవ డా.ఏసురత్నం, ఆర్ దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో పొట్టి శ్రీరాములు ట్రస్టుకు స్థలం కేటాయింపు పై హర్షం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** స్థానిక ఏలూరు రోడ్‌లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనం కు ఆరు ఎకరాల 80 సెంట్లు స్థలం కేటాయింపు పై హర్షం వ్యక్తం చేస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భం గా ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళీమోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు దశదిశ రూపొందిస్తున్న విజినరీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తిస్తూ ఆయన ఆత్మ బలిదానాన్ని గుర్తు చేసుకుంటూ రాష్ట్ర రాజధాని అమరావతిలో అమరజీ పొట్టి శ్రీరాములు ట్రస్ట్‌కు 6ఎకరాల 80 సెంట్లు స్థలం కేటాయించి 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని నెలకొల్పి స్మృతివనం ఏర్పాటు చేయడం మా ఆర్యవైశ్యు లందరికీ ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,మంత్రి లోకేష్‌కి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్‌కి, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి రాష్ట్ర భవన నిర్మాణ,ఇతర కార్మికుల కార్పొరేషన్ చైర్మన్ వలవల బాబ్జికి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజుకి సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొర్లపర రాము,గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, భోగవిల్లి రమేష్, పెనుగొండ శ్రీను కొర్లపర సూరిబాబు, పులవర్తి రాంపండు, కొత్త శివ, బుర్లగడ్డ హనుమంతు రావు పద్మనాభుని శేషగిరి, పులపర్తి మల్లికార్జున రావు, చిరుతపుడి కిషోర్, పలివల ఏకాంబరేశ్వర రావు,వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి అనిల్,మండ బ్రహ్మాజీ(పవన్),నున్న శ్రీధర్,పులవర్తి పవన్,మండవిల్లి హనుమంత రావు,కనిగర్ల సత్యనారా యణ,ఆర్యవైశ్య ప్రముఖులు ,వాసవి క్లబ్ ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మనుషుల అక్రమ రవాణ నిరోధించడం అందరి భాద్యత

**– ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి**




**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** హైదరాబాద్‌కు చెందిన ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మనుషుల అక్రమ రవాణా పైఅవగాహనా కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించింది. రెండు రోజులపాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి పాల్గొని మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉంది, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీనికి గురి అవుతున్నారని అన్నారు.ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాకు, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా.సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ, న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 29,200 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగిందన్నారు.ప్రజ్వల కోఆర్డినేటర్ శ్రావ్య శృతి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టడంలో అందరు భాగస్వామ్యం కావాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు,అంగన్వాడీ టీచర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లవరం, లంక గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లవరం, మల్లవరం లంక గ్రామాల్లో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లుకొద్దిరాజులు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ, కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు జరుపుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

పార్టీ మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అందే రామకృష్ణ,సంధి నరసింహారావు, బూత్ కన్వీనర్ తంగేళ్ల నాగేశ్వరరావు, పార్టీ అధ్యక్షులునేతల ప్రసాద్, చిట్టినేడు వెంకటేశులు, కౌరు యేసు రాజు,కౌరు సంటి.కౌరు విష్ణు, వెంద్రపెద్దిరాజు, నాగిడి రాంబాబు, పులకండం సంటి తదితరులు పాల్గొన్నారు.

# 10న విశ్వబ్రాహ్మణ ఉద్యోగ,వ్యాపారస్తుల సంఘం వార్షికోత్సవం



**ఏలూరు, మేజర్ న్యూస్ :** విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం 10వవార్షికోత్సవం ఆగష్ట్ 10వతేదిసాయంత్రం 4గం నుండి స్థానిక వైఎంహెచ్ హాలులో నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షులు అప్పలభక్తుల శివకేశవరావు (శివశ్రీ) కార్యదర్శి జగదీష్ బుధవారం తెలిపారు. ఈకార్యక్రమానికి విశిష్ఠ అతిథులుగా బ్రహ్మం మఠంనుండి వీరబ్రహ్మేంద్రస్వామి వారి పౌత్రి జగన్మాత ఈశ్వరి మహాదేవి మఠాధిప తులు శ్రీశ్రీశ్రీ వీరశివకుమార స్వామి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (నేర విభాగం తెలంగాణ రాష్ట్రం)కె.కిరణ్ కుమార్,తపన ఫౌండేషన్ చైర్మన్ గారపాటి శీతా రామాంజనేయ చౌదరి. విచ్చేయనున్నారని తెలిపారు. కాద రాంబాబు కెకెఎస్ సంస్థల అధినేతకు వాణిజ్య రత్న పురస్కారం, డా.కర్రిసత్యన్నారాయణ ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజి నిపుణులను వైద్యరత్న పురస్కారం తోను, సీనియర్ స్వర్ణకారులు పొడుగు సత్యన్నారా యణమూర్తికి. స్వర్ణశిల్పి పురస్కారాన్ని, సీనియర్ కార్పెంటర్ అద్దంకి సత్యన్నారాయణకు దారుశిల్పి పురస్కారంతో సత్కరించనున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ బ్రోచర్‌ను సంఘం నాయకులు కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు శివశ్రీ,కార్యదర్శి లంకలపల్లిజగదీష్,ఉపాధ్యక్షులు లక్కోజు వెంకటేశ్వరరావు (కొండబాబు). సహాయ కార్యదర్శి కోడూరి రామకృష్ణ, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు బొద్దూరి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# బీసీవై పార్టీ రామచంద్ర యాదవ్‌తో ఎంపిటిసి శ్రీనివాస్ యాదవ్ భేటీ



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ను పి అంకంపాలెం ఎంపిటిసి నాలి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మం డల యాదవ్ సంఘం నాయ కులు మర్యాద పూర్వకంగా కలిసి ఆయన దుస్సాలుతో సత్కరించారు. జిల్లాలో మూడు రోజుల పర్యటన సందర్భ ంగా బుధవారం గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకోవడానికి వెళ్తున్న రామచంద్ర యాదవ్‌ను కలిసినట్లు నాలి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంటకు ఇన్సూరెన్స్ చేయాలి : ఏవో గంగాధర్



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ప్రతి రైతు ఈ క్రాఫ్ నమోదుతో పాటు పంటకు ఇన్సూరెన్స్ చేయించుకోవడం వలన ధీమాగా జీవించవచ్చని వ్యవసాయ శాఖ అధికారి కే గంగాధర్ సూచించారు. బుధవారంమండలంలోని కామయ్యపాలెం,పి అంకంపాలెం గ్రామంలో పొలం-పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెం బర్ మొదటి వారంలోపు ఈ- క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు మండలంలో రెండు దపాలుగా పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ప్రతి మంగళ,బుధవారాల్లో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ క్రాఫ్ట్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఎల్ ఎస్ ఏ కే రాజు,పట్టు పరిశ్రమ శాఖ టిఏఎం శ్రీను,అగ్రికల్చర్ అసిస్టెంట్ తెల్లం నాగరత్నం,రైతులు బచ్చల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి శ్రీలక్ష్మి హయగ్రీవాచార్యులుకు ఉత్తమ ఆచార్య బహుమతి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పొలమూరు గ్రామ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ఉపాధ్యాయునిగా పనిచేయు చున్న వాడపల్లి శ్రీలక్ష్మి హయగ్రీ వాచార్య లుకు హిందూ ఉపాధ్యాయ సమితి ఆంధ్రప్రదేశ్ వారిచే ఉత్తమ ఆచార్య బహుమతి అందుకున్నారు. బుధ వారం ఆయన ఇక్కడ అక్కడ సత్కారం విశేషాలు తెలి పారు.బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్ననరేంద్ర వర్మ, శైవపేఠాధిపతి, శివ స్వామి, హిందూ ఉపా ధ్యాయ సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మహేష్ దేగల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం జరిగిందని అన్నా రు.ఈ సందర్భంగా మాస్టారుని విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు,పేరెంట్స్ కమి టీసభ్యులు అభినందించారు. మండల విద్యాశాఖ అధికా రులు వై.లక్ష్మీ నారాయణ, యు.నాగే శ్వరరావు, పాఠశాల హెచ్.ఎం.వై. వెంకటేశ్వరరావు, మండల ఎస్.టి.యు. ప్రతినిధులు హెచ్.వి సుబ్బరాజు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కే.ఎన్.వి. శ్రీనివాస్ అభినందించిన వారిలో ఉన్నారు.

# ప్రజాపక్ష పాలనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

– మంగళగిరి ఎయిమ్స్‌కు బస్సు సర్వీస్ ప్రారంభం



**నూజివీడు,మేజర్ న్యూస్:** ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బిజెపి నూజివీడు పట్టణ బిజెపి అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి అన్నారు.ఇటీవల డిపో మేనేజర్‌ను కలిసి నూజివీడు పట్టణ బిజెపి చేసిన అభ్యర్థన మేరకు ఆర్టీసీ అధికారులు విసన్నపేట వయా నూజివీడు,విజయవాడ మీదుగా మంగళగిరి ఎయిమ్స్‌కు బుధవారం ఉదయం బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మంగళగిరిలో నెలకొల్పిన ఎయిమ్స్ వైద్యరంగంలో రాష్ట్రానికే తలమానికమని అన్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలలో బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో సేవలందిస్తున్న ఎయిమ్స్‌కు నూజివీడు నుండి బస్సు సౌకర్యం కల్పించాలని ఇటీవల డిపో మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందచేశామన్నారు. దీనిపై స్పందించిన అధికారులు ఉదయం, మధ్యాహ్నం సర్వీసులు ప్రారంభించటం హర్షణీయమని అన్నారు.

– మంత్రి పార్థసారధి అధికారులకు కృతజ్ఞతలు –తమ వినతికి స్పందించి బస్సు సర్వీస్ మంజూరు చేసిన నూజివీడు శాసన సభ్యులు, రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి, ఆర్టీసీ అధికారులకు, సహకరించిన కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులకు బిజెపి తరపున మల్లెపూడి నాగరాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోను అప్పారావు, వై.ఎస్.దొరై, ఎం.రాజశేఖర్, మాటూరి ప్రసాద్, మాగంటి వాసు,నక్కా నాగ శివ,అంబటి మల్లేశ్వరరావు,అనమల నాగేశ్వరావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు దోసపాటి మల్లికార్జున జగదీష్, దద్దనాల రవికిశోర్, నూజివీడు ఆర్టీసీ డిపో కంట్రోలర్ రాజు, బస్సు డ్రైవర్, కండక్టర్ లు జి.సి. హెచ్. గంగ రాజు, బాలాజీ ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

– బస్సు వేళలు –ఉదయం నూజివీడు డిపో నుంచి 6–30 నిముషాలకు బస్సు బయలుదేరి రామన్నగూడెం, వట్టిగుడిపాడు, అగిరిపల్లి, అడవినెక్కలం, నున్న,విజయవాడ మీదుగా 8–30 నిముషాలకు మంగళగిరి ఎయిమ్స్‌కు చేరుకుంటుంది.సాయంత్రం4–30కు మంగళగిరి ఎయిమ్స్ నుంచిబయలుదేరి రాత్రి7గంటలకు నూజివీడు చేరుకుంటుంది. మధ్యాహ్నం ఒక సర్వీస్ ఉంటుందని అధికారులు తెలిపారు.

# కెమెరామెన్ దుర్గాప్రసాద్‌కు ఎమ్మెల్యే బడేటి పరామర్శ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కాలుకి ప్రమాదం జరిగిన,ఆంధ్రజ్యోతి కెమెరామెన్ దుర్గాప్రసాద్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ (చంటి), ఎస్ఎంఆర్ పెద్దబాబు.విధి నిర్వహణలో కాలుకి ప్రమాదం జరిగి, బాధపడుతున్న కెమెరామెన్ ప్రసాద్ ను పలువురు పరామర్శించారు.

## ఈఓ పి.ఆర్.డి.గా వల్లభు రాంబాబు బాధ్యతలు స్వీకారం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** చాలా కాలంగా ఖాళీగా ఉన్న పెనుమంట్ర మండలం ఈఓ పి.ఆర్.డి.గా వల్లభు రాంబాబు ఇక్కడ విధుల్లో చేరి, ఇంచార్జిగా వ్యవహరిస్తున్న పెనుమంట్ర గ్రామ కార్యదర్శి పి. సీతా రామయ్య నుండి బుధవారం భాధ్యతలు తీసుకున్నారు. పాల కొల్లు మండలం దగ్గులూరు గ్రామ పంచాయతీలో గ్రేడ్ –1 సెక్రటరీ గా విధులు నిర్వహిస్తూ, ప్రమోషన్ మీద వచ్చినట్టు రాంబాబు తెలిపారు.మండలం లోని సదరు శాఖ కార్యక్రమాలు అవగాహన చేసుకుని, తన విధులను ప్రజలకు ఉపయోగ కరంగా నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# 18న కృత్రిమ అవయవాల పంపిణీకి గుర్తింపు శిబిరం : ఎంపీడీవో



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర సామాజిక న్యాయ సాధికార మంత్ర శాఖ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులు, హిజ్రాలకు అవసరమైన వివిధ రకాల పనిముట్లు అందించేందుకు ఈనెల 18వ తేదీ గుర్తింపు శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి వి ఎస్ రామకృష్ణంరాజు తెలిపారు. నరసాపురం, మొగల్తూరు, మండలాలతోపాటు నర్సాపురం పట్టణానికి చెందిన వృద్ధులు,హిజ్రాలు ,ప్రతిభా వంతులకు కావలసిన పరికరాలను ఈ శిబిరం ద్వారా గుర్తిస్తారన్నారు. చేతి కర్రలు,వాకర్లు, వీల్ చైర్లు, వినికిడి మిషన్లు, బ్యాటరీ ట్రై సైకిల్స్ తదితర వాటిని అవసరమైన వారికి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. హాజరయ్యే అభ్యర్థులు రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోతో పాటు, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగే శిబిరానికి హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## వివిధ రాజకీయ పార్టీల నాయకులతో తహశీల్దార్ సమావేశం



**కుక్కునూర్.మేజర్ న్యూస్ :** మండలంలో గల తాసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ల నాయకులతో సమావేశం జరిగింది. తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ మండలంలో గల 1250 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఇబ్రహీంపేట దామరచర్ల, వింజరం,కొండపల్లి రామ సింగారం పోలింగ్ స్టేషన్లో రేషన లైజేషన్ చేయుట,పోలింగ్ స్టేషన్లో మార్పులు చేర్పులు మొదలైన విషయాలు ఉంటాయని వివరించారు.మండలంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేశారు.

# ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం రిలే దీక్షలు : ఎస్ఎఫ్ఐ



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** విద్య కనుబడట లేదు, విద్య నువ్వు ఎక్కడ అని ఎస్.ఎఫ్.ఐ ఏలూరు జిల్లా కార్యదర్శి కొలికపోగు లెనిన్ ప్రశ్నించారు. బుధవారం నాడు ఎస్.ఎఫ్.ఐ, సీపీఎం, సీపీఐ, వైస్సార్సీపీ, సీపీఐ ఎమ్.ఎల్ మాస్ లైన్,కాంగ్రెస్, సిఐటియు,ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ చెయ్యాలని కుక్కునూరు సెంటర్‌లో నిర్వహించిన రిలే దీక్షలను పలు పార్టీలు,ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె.లెనిన్ మాట్లాడుతూ, మండలంలో విద్య సంవత్సరం ప్రారంభమై నేటికి 34 రోజులు గడుస్తుంది మరి కొన్ని రోజుల్లో ఎఫ్.ఏ 1 పరీక్షలు కూడ జరుగనున్నాయి, కానీ విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా పరీక్షలు ఎలా రాస్తారు అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం టీచర్లు బదిలీ చేస్తుంటే కుక్కునూరు ఎంఈఓ బాబూరావు నిర్లక్ష్యంగా మండలంలో టీచర్ల స్థానాలు ఖాళీ అవడానికి కారణం అయ్యారు. టీచర్లు బదిలీల్లో ఉన్న ఉత్సాహం,తిరిగి భర్తీ చేసే దానిలో ఎందుకు లేదని విమర్శించారు. విద్యార్థుల బాధకు కారణమైన విద్యాధికారి బాబూరావు పై చర్యలు ఎందుకు తీసుకోలేదు ? అని ప్రశ్నించారు. ఈ దీక్షల్లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సీపీఐ మండల కార్యదర్శి కొన్ని లక్ష్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి యర్సం సాయికిరణ్,వైసీపీ పోలవరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మల్లెల చంటి నాయుడు,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వద్దే రఘు,మండల అధ్యక్షులు గజ్జి రాజులు,నాయకులు వర్స నాగేశ్వరావు, మడకం వీరయ్య గిరిజన సంఘం మండల కార్యదర్శి పట్ల లక్ష్మయ్య, సీపీఎం మండల నాయకులు షేక్ వలి పాషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాల కోసం మూడు స్కూల్స్ బలి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పాఠశాలలు ప్రారంభించిన జూన్ నెల 12 నుండి నేటి వరకు మండల కేంద్రం పెనుమంట్ర ఎల్.ఈ.ప్రాథమిక పాఠశాల 3,4,5 తరగతులకు చెందిన 25 మంది విద్యార్థులు పాత పాఠశాలను వదలక ఇక్కడే కూర్చోవడం బుధవారం కనిపించింది.

ఎప్పటి లాగే తమకు హాజరు వెయ్యడం లేదని,పాఠాలు చెప్పడం లేదని, మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని విలేకరుల వద్ద వాపోయారు.ఈ పాఠశాల విద్యార్థులను విలీనంచేసిన రెగ్యులర్‌ప్రాథమిక పాఠశాలలో రోల్ 63 ఉండగా, అందులోవిలీనం చేసిన ఎల్.ఈ. పాఠశాల నుండి 25 మంది విద్యార్థులు ఉండడం విశేషం. పెనుమంట్ర కుళాయి ప్రధాన చెర్వును చేర్చి ఉన్న పాత రెగ్యులర్ ప్రాథమిక పాఠశాలను రెగ్యులర్ స్కూల్‌గా మార్చడానికి మూడు ప్రాంతాల్లోని ప్రైమరీ పాఠశాలలను అడ్డగోలు తీర్మానాలు పేరిట బలి చేసారని సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, ఉప సర్పంచ్ భూపతిరాజు శ్రీనివాస రాజు అన్నారు. కాగా, పెనుమంట్ర గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్ఈ పాఠశాల నుండి 25 మంది, పి.సి.గట్టు పాఠశాల నుండి 12 మంది, ప్రక్క గ్రామం అయిన గరువు పంచాయతీ లోని ప్రైమరీ స్కూల్ నుండి 13 మంది విద్యార్థులను ఈ మోడల్ స్కూల్లో విలీనం చేశారు.

అయితే, ఇలా విలీనం అయిన పాఠశాలలు కిలోమీటర్ మించిన దూరం ఉండడం వల్ల పి.సి.గట్టు పిల్లలు ముగ్గురు, గరువు పిల్లలు నలుగురు ప్రైవేటుస్కూల్స్ కు వారి పేరెంట్స్ పంపేశారని అక్కడ టీచర్స్ తెలిపారు.

**– గరువు సర్పంచ్ ఆవేదన** –కనీసం స్థానికులకు,పేరెంట్స్‌కు, తనకు చెప్పకుండా గరువు పంచాయతీ పరిధిలోని 3,4,5 తరగతుల 13 మంది పిల్లల్ని, రెండు కిలోమీటర్లు దూరం ఉన్న పెనుమంట్ర పంచాయతీ మోడల్ ప్రైమరీ స్కూల్ లోవిలీనం చేయడం దారుణమని గరువు గ్రామ సర్పంచ్ ముదునూరి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు.

# కాళ్ళ మండల రైతులు అభ్యంతరాలు పరిష్కారం : జేసి రాహుల్ కుమార్





**కాళ్ళ,మేజర్‌న్యూస్ :** జాతీయ రహదారి 165 నిర్మాణంలో భాగంగా కాళ్ళ మండలం కొలనుపల్లి, సీసాలి, కోపల్లి, పెదమిరం, వేంపాడు, తదితర గ్రామాల రైతులు లేవనెత్తిన అభ్యంతరాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం కాళ్ళ తాహసిల్దార్ కార్యాలయంలో జాతీయ రహదారుల అధికారుల సమక్షంలో విచారణ జరిపారు. భూ సేకరణ పై జూన్ 14న అభ్యంతరాలు గడువు ముగిసేనా టికి వచ్చిన 54 అభ్యంతరాల పై ఈ రోజు విచారణ చేపట్టారు.

ఈ సందర్భంగా రైతులు రోడ్డు అలైన్మెంట్ తమ భూమికి లభించే నష్టపరిహారం చెల్లింపు తదితర విషయాలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి, తమ భూములు వ్యవసాయేతర భూములుగా మార్పు చెందినందున నష్టపరిహారం చదరపు గజాలలో లెక్కించి ఇవ్వాలని రైతులు కోరాగా వ్యవసాయేతర భూములుగా మార్చిన ధ్రువపత్రాలను దాఖలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు. అనంతరం పరిశీలించి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి భూ సేకరణకు ఒక అభ్యంతరంలేదని, నిబంధనల మేరకు మాకు కొంచెం లాభసాటిగా ఉండేలా చూడాలని రైతులు కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె .ప్రవీణ్ కుమార్ రెడ్డి, తాహసిల్దార్ సుందర్ సింగ్, జిల్లా కలెక్టరేట్ సూపరింటె ండెంట్ సి హెచ్ రవికుమార్, డీ.టీ కళ్యాణి, సంబంధిత గ్రామాల వీఆర్వోలు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపిపి 'గుత్తుల'కు నివాళులర్పించిన విప్ నాయకర్



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని తూర్పుతాళు ్ళ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ గుత్తుల బలి చక్రవర్తి మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆయన భౌతిక కాయానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ట్రస్ట్‌కు భూమి కేటాయింపు : ఆర్య వైశ్యసంఘం హర్షం





**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయడు హామీ ప్రకారం అమరజీవి పొట్టి శ్రీ రాములు మెమోరియల్ ట్రస్ట్‌కు అమరా వతి శాఖమూరు పార్కులో 6,8ఎకరాలు భూమి కేటాయించి అందలి 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహంతో పాటు స్మృతి వనం ఏర్పాటుకు భూమి ఇవ్వటం పట్ల ద్వారకతిరుమల మండల ఆర్య వైశ్యసంఘం ఇమ్మడి రత్నాజీ ఆధ్వర్యంలో బుధవారం అమరజీవికి నివాళులు అర్పించి ఈ విషయానికి కృషి చేసిన మంత్రివర్యులు టీజీ భరత్‌కి శాసన సభ్యులు శ్రీరామ్ తాతయ్యకి,ట్రస్ట్ చైర్మన్ మరియు ఆర్య వైశ్యకోర్పరేషన్ చైర్మన్ డూండి రాకేష్‌కి,కూడా చైర్మన్ సోమి శెట్టి వెంకటేశ్వర్లు కి అభినందనలు తెలియజేశారు. ముఖ్య మంత్రి వర్యులు చంద్రబాబు నాయడు, డిప్యూటీ ముఖ్య మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, గోపాలపురం శాసన సభ్యులు మద్ది పాటి వెంకటరాజు చిత్రపటాలకు ఆర్యవైశ్య సభ్యులు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, కనగర్ల ఉమామహేశ్వరరావు,గుడిమెట్ల గంగాధర్ రావు,కిషోర్, మురళి,సతీష్,ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమిషనర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, డ్రైన్ లలో పూడిక తీత పనులను పరిశీలించారు. ఆయా వార్డు లో దట్టంగా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయాలని శానిటరీ సిబ్బందిని ఆదేశించారు. నీటిసరఫరా పైపులను లీకులు గుర్తించి మరమ్మతులు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. అధికారులు శ్రద్ధ వహించాల న్నారు. మురికి కాలవలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిసరాలు పరశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాత్రుడు, సచివాలయ సిబ్బంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జోసెఫ్ డెంటల్ కాలేజ్‌కి నాక్ నుండి ప్రతిష్టాత్మక 'ఏ' గ్రేడ్ పురస్కారం



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** దుగ్గిరాలలోని సేయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్ ఎన్ ఎ ఏసి అక్రెడిటేషన్ 'ఏ' గ్రేడ్‌ను కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించింది. ఈ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. ఆరోన్ అరుణ్ కుమార్ వాసా "ఎన్ ఏఏ సి పయనము" అనే ప్రదర్శన ద్వారా ఈ అక్రెడిటేషన్ వెనకున్న కృషి, సంకల్పం, స్థిరతపై వివరణ ఇచ్చారు. ఆయన 2012లో ప్రారంభమైన ఎన్ ఏ ఏ సి యాత్రను స్మరించుకున్నారు. ఎన్ ఏ ఏ సి గ్రేడ్ ఏ ఆవిష్కరణ అనంతరం రెవ. ఫా.పి.బాల, రెవ. ఫా.జి.మోసెస్ కళాశాల సిబ్బందికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సాధనలో భాగమైన ప్రతి ఒక్కరిని అభినందించారు. అనంతరం మోస్ట్ రెవ. డా. జయరావు పోలిమెర బిషప్ మాట్లాడుతూ విద్యలో నైతికత, ఆధ్యాత్మికత,సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే విద్యాసంస్థల అవసరాన్ని వివరించారు. ఈ విజయంలో తన ముఖ్యపాత్రకు గుర్తింపుగా బిషప్ మోస్ట్ రెవ. డా.జయరావు పోలిమెరని మేనేజ్ మెంట్, సిస్టర్స్,టీచింగ్ సిబ్బంది, పీజీ ,యూజీ ప్రతినిధులు, నాన్-టీచింగ్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. బిషప్ మాట్లాడుతూ ఎన్ఏఏసి నుండి 'ఏ' గ్రేడ్ పొందడం ద్వారా సేయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్ నాణ్యత, నైతికత,విద్యార్థి కేంద్రిత విద్యకు నిలువుట అద్దంగా నిలిచింది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న దంత కళాశాలలకు ఒక ఆదర్శంగా నిలిచింది అని కొనియడారు.

# దేవాలయంలో ప్రామాణిక ఆపరేటింగ్ పనితీరు పరిశీలించిన నోడల్ అధికారి





**ద్వారక తిరుమల, మేజర్ న్యూస్:** రాష్ట్ర దేవాదాయశాఖ నిర్దేశించిన ప్రామాణిక ఆపరేటింగ్ విధానం అమలు పనితీరుకు సంబందించిన పురోగతిని దేవాలయాలలో నిశితంగా పరిశీలించేటందుకు నియమితులైన నోడల్ అధికారి దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ డి భ్రమరాంబిక బుధవారం ఉదయం ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని, తదుపరి పారిశుధ్యం, క్యూ-లైన్ నిర్వహణ,యాత్రికుల సౌకర్యాలను పరిశీలించారు. దేవాలయములో భక్తులకు మెరుగైన సౌకర్యాలను అందించడం,భక్తులకు ఉత్తమ స్థాయి సేవలు అందించబడుతున్నాయా అనే విషయాన్ని నిర్ధారించుకోవడానికిడి భ్రమరాంబిక ఆలయ ప్రాంగణంలో పారిశుధ్యం,క్యూ లైన్ నిర్వహణ,దర్శన ఏర్పాట్లు, డార్మేటరీ, భక్తులు సంచరించే ప్రదేశాలలో ఉన్న సౌకర్యాల లభ్యత,తాగునీటి సరఫరాను,మరుగుదొడ్ల శుభ్రతను ఆలయ అధికారులతో కలిసి తిరిగి నిశితంగా పరిశీలించారు. తదుపరి ప్రసాదాల తయారీ విభాగము, అన్నప్రసాద భవనము, అన్నప్రసాద వితరణ,భక్తులకు నాణ్యత రుచికరమైన అన్నప్రసాదం, లడ్డులు, పులిహోర, శర్కర పొంగలి,ఉచిత ప్రసాద వితరణ పరిశీలించారు.

శ్రీవకుళ మాత అన్నప్రసాద భవనంలో వేచి భక్తులతో కార్యనిర్వహణాధికారి వారితో,ఇతర అధికారులతో కలిసి అన్నప్రసాదము స్వీకరించి భక్తుల అభి ప్రాయలు అడిగి తెలుసుకొని, చిన్న వెంకన్న దేవీస్థానంలో ఉన్న పారిశుధ్యం,క్యూ-లైన్ నిర్వహణ, యాత్రికుల సౌకర్యాల కల్పన, ప్రసాదాల పై సంతృప్తి వ్యక్తపరిచారు.

## పిట్టా నారాయణరావు మృతి వామపక్షాలకు తీరనిలోటు



**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** పెంటపాడు మండలంలోని అల్లంపురం గ్రామానికి చెందిన పిట్టా నారాయణరావు ప్రత్తిపాడు ఎఫ్ ఎఫ్ ఎఫ్ ఆయిల్ కర్మాగారం నందు కార్మికునిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. ఉద్యోగంలో ఉంటూ సిపిఐపార్టీ కార్యకర్తగా, ఏఐటీయూసీ సభ్యునిగా ఎమ్.వి. ఎన్. కపర్ది, కలిదిండి భీమరాజు, డివిఎస్ఎస్ వర్మలతో కలిసి పనిచేశారు. మంగళవారంరాత్రి నారాయణరావు (83) స్వగృహం నందు గుండెపోటుతో మరణించారు. బుధ వారం సిపిఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు నారాయణ రావు భౌతికకాయాన్ని సందర్శించి సిపిఐ పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. అనంతరం ఆయన మృతి పట్ల కళింగ సంతాపాన్ని తెలిపి,నారాయణరావు కుటుంబం పట్ల సానుభూతిని వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దిద్దే నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# సమాజానికి ఆదర్శం సూరంపూడి జీవితం

### – నివాళులర్పించిన జర్నలిస్టులు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** పాత్రికేయుడిగా, ఉపాధ్యాయుడిగా, నటుడిగా సూరంపూడి వెంకటరమణ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన జీవితం సమాజానికి ఆదర్శనీయమని పలువురు వక్తలు ఉద్ఘాటించారు.తాడేపల్లిగూడెం జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ ఏపీయుడబ్ల్యూజే అనుబంధం ఆధ్వర్యంలో కీర్తిశేషులు సూరంపూడి వెంకటరమణ సంస్మరణ సభ బుధవారం జరిగింది. స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు తమ్మిశెట్టి రంగాసురేష్ అధ్యక్షతన ఐజెయు జాతీయ కార్యదర్శి డి. సోమ సుందర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు సుందరనీడి వెంకట లక్ష్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బాసంశెట్టి బాల బాలాజీ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి గారపాటి ప్రసాద్,ఎలక్ట్రానిక్ మీడియా పూర్వాధ్యక్షులు పాలడుగు సతీష్,ప్రెస్ క్లబ్ కోశాధికారి శీలి రాజు,ప్రెస్ క్లబ్ పూర్వాధ్యక్షులు చిట్యాల రాంబాబు,చిక్కాల రామకృష్ణ, అడపా మాణిక్యాలరావు, ప్రెస్ క్లబ్ పూర్వ కార్యదర్శి మైలవరపు రవికిరణ్, ఇంకా పలువురు జర్నలిస్టులు పాల్గొని సూరంపూడి వెంకటరమణ చిత్ర పటానికి పుష్పాంజలితో నివాళులర్పించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ సుమారు నాలుగు దశాబ్దాల పాటు సూరంపూడి వెంకటరమణ ఈనాడు విలేఖరిగా విశేషమైన సేవలు అందించారని పేర్కొన్నారు. కుమారుడు ఉద్యోగ రీత్యా విజయవాడలో ఉంటుండటంతో అక్కడకు వెళ్లిన రమణ మాస్టారు ఈనెల 10వ తేదీ రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమైన విషాదాంతం అన్నారు.సుందరనీడి వెంకట లక్ష్మయ్య తేతలి గంగాధర్ రెడ్డి, చిట్యాల రాంబాబు,ఏ.వీ.రామరాజు, చిక్కాల రామకృష్ణ, పాలడుగు సతీష్, కే.ఆశీర్వాదం, మైలవరపు రవి కిరణ్, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ సూరంపూడి వెంకటరమణ మరణం సమాజానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.ఈ సభలో జర్నలిస్టులు చింతకాయల దొరబాబు,చిట్రోజు కృష్ణ, ఐతం ప్రసాద్, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, కొత్తపల్లి గోపీచంద్, ఎస్.రాంబాబు, కమల్, చందు తదితరులు పాల్గొని రమణ మాస్టారు ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. అలాగే రాజమండ్రి కి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎం. శ్రీరామ్మూర్తి కుమార్తె తేజస్వి ఆకస్మిక మృతి పట్ల ఈ సభ సంతాపం వ్యక్తం చేసింది.

## నాట్లు సమయములో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: నాట్లు సమయములో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన సదస్సు లో మండల వ్యవసాయ అధికారి జై భవాని వివరించారు. మండల పరిధి ఈదర గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగామండల వ్యవసాయ అధికారి భవాని మాట్లాడుతూ వరి పండించే రైతులందరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, నారు మడులలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. పొలం పిలుస్తోంది అనంతరం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ,ఉద్యాన సహాయకులకు సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 840 రూపాయల ప్రీమియంతో 42వేల రూపాయల భీమా పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానశాఖ అధికారి కె జ్యోతి ప్రియాంక,వ్యవసాయ విస్తరణాధికారులు, గ్రామ వ్యవసాయ,ఉద్యాన సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వం అవగాహన పై ప్రత్యేక ర్యాలీ




తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం 11వ అదనపు జిల్లా అధ్యక్షులు షేక్ సికిందర్ భాష మధ్యవర్తిత్వం పై అవగాహన కల్పించడానికి ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసురాజీవ్ చేసుకున్నట్లయితే డబ్బు సమయం రెండు ఆదా హృదయాన్ని తెలియజేశారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ చర్చ్ కే మాధురి,జూనియర్ సివిల్ జడ్జి సూర్య కిరణ్,మొదటి అదనపు జడ్జ్ కె.లలితాదేవి,అన్నామని పలువురు న్యాయమూర్తులు న్యాయవాదులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## నేటి నుండి పెంచిన విద్యుత్ చార్జీలపై నిరసన : అఖిల పక్ష నాయకులు



**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** ప్రజల పై విద్యుత్ చార్జీల భారం మోపుతున్న కూటమి ప్రభుత్వ విధానంపై ఉద్యమిస్తామని అఖిల పక్షం నాయకులు అన్నారు.బుధవారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన అఖిల పక్షం నాయకుల సమావేశంలో మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను గృహాలకు బిగించి విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 4 దఫాలుగా విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు.అధికారం చేపడితే స్మార్ట్ మీటర్ల ను రద్దు చేసి, విద్యుత్ చార్జీల ను తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజలపై 15,485 కోట్ల అదనపు భారం మోపిందని పేర్కొన్నారు.ప్రమాద కర విద్యుత్ సంస్కరణలు, ఆదాని గ్రూప్ విద్యుత్ ఒప్పందాలు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.విద్యుత్ చార్జీల పై ఈ నెల 30న బైక్ ర్యాలీ, ఈ నెల 17వ తేదీ నుండి ఆగస్టు 5 వరకు దశల వారీగా నిరసనలతో ఉద్యమిస్తామని తీర్మానించారు. ఈ సమావేశంలో ధర్మల రమేష్, మడివి దుర్గారావు సీపీఎం, కొల్లూరి సత్యనారాయణ,సమ్మయ్య,షఫీ,కాంగ్రెస్,ఎండి మునీర్,కారం దారయ్య సీపీఐ,సిరికొండ రామారావు, ముత్యాల రావు సీపీఐ ఎంఎల్ ప్రజపందా,ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎస్సై వీరభద్రరావు





**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎస్సై వి వీరభద్రరావు అన్నారు. "ఒక చెట్టు తల్లి పేరుతో" ముదినేపల్లి వికాస్ కళాశాలలో నిర్వహించారు. క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మేరా యువ భారత్ సంస్థ ఆధ్వర్యంలో పిలుపునిచ్చింది. తల్లుల పట్ల ప్రేమ , గౌరవించిన విధంగా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు.వనశాఖ సహకారంతో 100 మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జి రమేష్ ,కొత్తూరు వెంకటసుబ్బయ్య , వ్యవసాయ సహాయకురాలు ప్రియాంక ,కరస్పాండెంట్ మధన్ కిషోర్ ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ కిషోర్ , ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ రామ్మోహన్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికి టీడీపీ నాయకులు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి తెలుగు దేశంకార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల్లో తక్షణ సమస్యలను తెలుసుకొని, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలపై అవగాహన కల్పించే నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల పరిచయం చేస్తూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అమలు చేయబోయే సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్ర మాలపై ప్రజలకు వివరించారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాచారం సేకరించి, పార్టీ ప్రజల పక్షాన నిలబడతుందని, వారు భరోసా కలిగి ఉండాలని కార్యనిర్వాహ కులు తెలిపారు.ప్రముఖ నాయకుల సమక్షంలో గ్రామస్థుల స్పందన మంచి ఉత్సాహాన్ని కలిగించింది. టీడీపీ పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత బలపడేలా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి టిడిపి టౌన్ అధ్యక్షులు పామర్తి నరసింహారావు, గ్రామ సర్పంచ్ లక్ష్మీ విక్టర్ బాబు, మండల టిడిపి ట్రెజరర్ వై.ప్రణీత్, పార్టీ నాయకులు మడుపల్లి గోపాల్, ఎస్ ఎస్ బాబు చాంద్ భాషా, జూలూరు కోటేశ్వరరావు బోనం శ్రీను,సగ్గుర్తి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ సూర్య డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**నరసాపురం,మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ సూర్య డిగ్రీ కళాశాలలో గురువారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ జాబ్ మేళాలో దివిస్ లాబరేటరీస్ లిమిటెడ్ వారు పాల్గొంటారన్నారు.ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ సంబంధించి ట్రైనీ సూపర్వైజర్,గ్రాడ్యుయేట్ అప్రెంటీస్ పొజిషన్స్ టు ఇంటర్వ్యూస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలో పాల్గొనే అభ్యర్థులు బయోడేటాతో పాటు, ఆధార్ జిరాక్స్‌తో హాజరు కావాలన్నారు.ఈ జాబ్ మేళాలో బిఎస్సి కెమిస్ట్రీ, బీఫార్మసీ,బిటెక్ కెమికల్ మెకానికల్, ఎంఎస్సీ ఎన్లైటికల్ ఆర్గానిక్ ఎంఫార్మసీ అర్హత గల అభ్యర్థులు హాజరుకావలెనన్నారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటలకు కళాశాల ప్రాంగణం నందు హాజరు కావలెనని వివరములకు 79816 02528 నెంబర్ నందు సంప్రదించవలెనని బ్రహ్మాజీ తెలిపారు.

# సాగునీరు కోసం రోడ్డెక్కిన అన్నదాతలు




పెదపాడు,మేజర్ న్యూస్ : సాగునీరు కోసం కృష్ణా డెల్టా రైతులు రోడ్డెక్కారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెదపాడు మండలం వట్లూరు- పెదపాడు రహదారిపై రైతులు,కౌలు రైతులు రాస్తారోకో నిర్వహించారు. కృష్ణా డెల్టా శివారు భూములకు సాగునీరు అందించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణా డెల్టా శివారు భూములకు సాగునీరు అందక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని విమర్శించారు. కాలువ వదిలిన తర్వాత గుర్రపు డెక్క, నాచు తొలగింపు వంటి పనులు చేపట్టి అధికారులు హడావిడి చేస్తున్నారని ముందస్తు ప్రణాళిక లేకపోవడం వలన అధికారులు,ప్రభుత్వం వైఫల్యాలకు రైతులు బలైపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన రైతుల సమావేశంలో అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే వట్లూరు వద్ద రహదారిని దిగ్బంధనం చేయాలని నిర్ణయించినట్లు రైతులు, కౌలు రైతులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతులు,కౌలు రైతులు తుమ్మల ధన కోటేశ్వరరావు, పల్నాటి బాలగంగాధర్, పేద్ద చంద్ర రావు, మండవల్లి రాముడు, సవలం శ్రీనివాసరావు, కొమ్ము రెడ్డి కనకరాజు, మండవల్లి ప్రసాద్, పసుపులేటి రాంబాబు,శీలం ప్రసాద్, కె.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో ఎంపీపీ రామిశెట్టి పుట్టినరోజు వేడుకలు





ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలను వైసీపీ కార్యాలయంలో నాయకులు,అభిమానులు నిర్వహించారు. కార్యాలయంలో బర్తడే కేకును కట్ చేసి ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా సహృదయంతోఆదుకుని వైసీపీ కార్యకర్తలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఘంటా సంధ్య , వైస్ ఎంపీపీ రాచూరి రాధ, మోత్రు ఏసుబాబు , కోమటి విష్ణువర్ధన్ ,ఈడే వెంకటేశ్వరరావు ,సాక్షి సాయి,దివి సతీష్,కూనపురెడ్డి సత్యనారాయణ, ,నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను బహూకరించారు.

## 21న పెనుగొండలో విభిన్న ప్రతిభా వంతులకు ఉపకారణాలు అందించే శిబిరం

పెనుమంట్ర,మేజర్ న్యూస్ : మండలం లోని 18 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న విభిన్న ప్రతిభా వంతులకు అవసరం అయిన ఉపకారణాలు అందించ డానికి ఈ నెల 21 సోమవారం ఉదయం పెనుగొండ పంచాయతీ ప్రాంగణంలో జరిగే శిబిరం జరుగుతుందని ఎంపీడీఓ ఎం. ఎస్. ప్రభాకర రావు బుధవారం ఇక్కడ తెలిపారు. ఈ క్యాంపు గురించి ఆయా పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాలు, శివారు గ్రామాల్లో మైకు ద్వారా ప్రచారం చేయించాలని ఆయన ఆదేశించారు.

శిబిరానికి హాజరు అయ్యే లబ్ధిదారులు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, సదరం సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డ్ జెరాక్స్ కాపీలతో హాజరు కావాలని ఆయన కోరారు.

## ఉండి సొసైటీ డైరెక్టర్‌గా గురుగుబిల్లి సత్యనారాయణ



ఉండి, మేజర్ న్యూస్: ఉండి విశాల పరపతి సహకార సంఘం త్రిసభ్య కమిటీ డైరెక్టర్ గా ఉండి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ నియామకమయ్యారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని పార్టీ పట్ల విధేయుడుగా ఉన్న గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తన గురువు వేగేశ్న కనకరాజు సూరి చైర్మన్ గా ఉన్న త్రిసభ్య కమిటీలో తనకు డైరెక్టర్ పదవి రావడం తన అదృష్టమని అన్నారు. తనకు డైరెక్టర్ పదవి రావడానికి కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజుకు, యువ నాయకులు భరత్ వర్మ కు, రాజకీయ గురువు వేగేశ్న కనకరాజు సూరికి రుణపడి ఉంటానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రూరల్ బ్యాంక్ అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# వైరల్ జ్వరాల నివారణకు హోమియో వైద్య శిబిరం




ఏలూరు, మేజర్‌న్యూస్ : ఏలూరు శ్యామల హోమియో హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ అబ్బూరి అరుణ సహకారంతో డాక్టర్ బందారు సుదీప్తి నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. వర్షాకాలం నేపథ్యంలో వాతావరణంలో మార్పులు కారణంగా వైరల్ జ్వరాల నివారణకు,జలుబు రాకుండా ముందస్తుగా ఏలూరు ప్రభుత్వ ఐ.టి.ఐ.,డి.ఎల్.టి.సి.నందు 250మంది విద్యార్థులకు, సిబ్బందికి ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించి మూడు రోజులకు సరిపడ హోమియో మాత్రలను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పూడి భాస్కర రామం,మేనేజింగ్ కమిటీ సభ్యులు,రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎల్.వెంకటేశ్వరరావు, ఐ.టి.ఐ.ఇంచార్జిఅసిస్టెంట్ డైరెక్టర్ నాగభూషణం,ఏ.ఎస్.ఐ.బందారు సుగుణరావు,డి.ఎల్.టి.సి. ట్రైనింగ్ ఆఫీసర్స్ కె.రామచంద్రరావు, బి.ఇంద్రకుమార్, సూపరింటెం డెంట్ వై.ఎస్.వి. ప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం నేపథ్యంలో మహిళకు చిత్ర హింసలు

పాలకోడెరు, మేజర్ న్యూస్: తన భర్త తో వివాహేతర సంబంధం పెట్టుకుందని అతని భార్య, పిల్లలు కలిసి ఆ మహిళను స్తంభానికి కట్టేసి రాత్రి తెల్లవార్లూ చిత్రహింసలు పెట్టిన సంఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం పాలకోడేరు మండలం మోగల్లు శివారు గుత్తులవారి పాలెంకు చెందిన సుబ్బారావు అత్తిలికి చెందిన ఒక మహిళతో కొంతకాలంగా వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. అయితే ఇది సహించలేని అతడి భార్య, పిల్లలు కలిసి మంగళవారం రాత్రి ఆ మహిళను అత్తిలి నుంచి గుత్తులవారిపాలెం తీసుకువచ్చి, స్తంభానికి కట్టేసారు. తెల్లవార్లూ చిత్రహింసలకు గురిచేశారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం ఉదయం పాలకోడేరు పోలీసులు వెళ్ళి ఆ మహిళను విడిపించి, ఆసుపత్రిలో చేర్పించారు. కాగా కేసు నమోదు చేసి ఇప్పటికే కొంతమందిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిసింది. ఈ అమానుష సంఘటన ను జిల్లా ఎస్ పి సీరియస్‌గా తీసుకున్నట్లు తెలిసింది.

## రాష్ట్ర ప్రజల సంక్షేమం అమలు ఘనత సిఎం చంద్రబాబుదే



చింతలపూడి,మేజర్ న్యూస్ : ఎన్నికల హామీలను అమలుచేసి నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి మండలం సమ్మిటివారిగూడెంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# మంత్రి కందుల దుర్గేష్‌నీ కలిసిన జనసేన నేతలు



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు రెవెన్యూ గెస్ట్ హౌస్‌కు బుధవారం వచ్చిన పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు,నాయకులు నారా శేషు మర్యాద పూర్వకంగా కలిశారు.

# శివారులోని ప్రతి ఎకరానికి సాగునీరు అందాలి



## – జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం,మేజర్ న్యూస్ :** వరి సాగుకు అవసరమైన సాగునీటిని శివారు భూములకు సైతం ఆటంకం లేని విధంగా సరఫరాకు జల వనరుల శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పంట పొలాలతో సాగునీటి సరఫరాపై ఇరిగేషన్, డ్రైన్స్, ఎర్రకాలువ, గోదావరి హెడ్ వాటర్ వర్క్స్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితిల కారణంగా వరి సాగుకు నీటిఎద్దడి ఏర్పడకుండా శివారు భూములకు అవసరమైన నీటి సరఫరా జరిగేలా ఇరిగేషన్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలోకి వెళ్లి నిరంతరాయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. తొలుత ఇరిగేషన్ కెనాల్స్, డ్రైన్స్ సాగు నీటిపారుదల సిస్టం మ్యాపులను పరిశీలించి అధికారులకు తను సూచన చేశారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, హెడ్ వాటర్ వర్క్ ఈ.ఈ జి.శ్రీనివాస్, ఇరిగేషన్, డ్రైన్స్, ఎర్ర కాలువ, గోదావరి హెడ్ వాటర్ వర్క్స్ డిఇలు, ఏఈలు పాల్గొన్నారు.

# పెంటపాడులో ఉచిత హెమియో వైద్య శిబిరం



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** పెంటపాడులో ఏ ఎస్ ఆర్ హెరీమియోపతి వైద్య కళాశాల అండ్ ఆసుపత్రి,ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్, పిఠాపురం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉచిత హెమియో వైద్య శిబిరం నిర్వహింపబడింది. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ , మెడికల్ సూపరింటెండెంట్ డా ఆనంద కుమార్ పింగళి మాట్లాడుతూ ఏ ఎస్ ఆర్ హెరీమియోపతి వైద్య కళాశాల అండ్ ఆసుపత్రి ఏర్పాటు చేసి 5 సంవత్సరములు అయిందని,సామాజిక సేవలు నిర్వహించడం విషయంలోను వైద్య సేవలు నిర్వహించడం వవిషయం లోను, సామాజిక పరమైన అండ్ వైద్య పరమైన విషయాల పై ప్రజలలో అవగాహన కల్పించడం విషయంలోను,ఇతర సామాజిక పరమైన కార్యక్రమాలు నిర్వహించడానికి గత రెండు సంవత్సరములుగా ఉమర్ అలీషా రురల్ డెవలప్మెంట్ ట్రస్ట్, పిఠాపురం వారితో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడము జరిగిందని, ఆ ఒప్పదాన్ని ఇంకో రెండు సంవత్సరములపాటు పొడిగించడం జరిగిందన్నారు. అవసరమైన రోగులను, వారికి గల 50 పడకల ఆసుపత్రి నందు ఉంచి, వైద్య పరీక్షలు నిర్వహించి,వైద్యం చేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా సుమారు 150 మంది రోగులకు వైద్య సేవలలు అందిచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్ (ఆకాడెమిక్ డా కడలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) డా.డి సురేంద్ర కుమార్, ఓపిడి ఇంచార్జి డా డా ధనాల సాయిరాం, ప్రొఫెసర్ డా సనపల ఆనంద రావు,కళాశాల వైద్యులు, జూనియర్ డాక్టర్లు,ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ పశ్చిమ గోదావరి జిల్లా ఇంచార్జి అడబాల నాగ వెంకట రత్నం ట్రస్ట్ కార్యాకర్తలు ప్రత్తిపాడు జనసేన పార్టీ అధ్యక్షులు చెరుకూరి జిగట సోమశేఖర్ (పండు), మజ్జి అప్పారావు, గిద్ద శ్రీను బొల్లిపో ప్రభాకర్,చదలవాడ శ్రీకాంత్ సత్యమేవజయతే యూత్ వన్ టీం వన్ విజన్ యూత్, పైలమ్మ తల్లి యూత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు



**పెదవేగి,మేజర్ న్యూస్ :** మండలంలోని గార్లమడుగు పెదవేగి , న్యాయంపల్లి గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి వాడవాడలా ప్రజలు ఎంతో అభిమానాన్ని చూపుతూ పూలమాలలతో, మహిళల మంగళ హారతులతో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.

గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలనను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా ప్రజలకు అందించారు. అదేవిధంగా ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే అంశాన్ని కూడా తెలుసుకుంటూ వాటిని నమోదు చేసుకుంటూ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేశారు.

# న్యాయ సేవలపై అవగాహనకు బాధ్యత తీసుకోవాలి




## – జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కోర్టు ప్రాంగణము నుండి బుధవారం బైక్ ర్యాలీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మధ్యవర్తిత్వము ద్వారా కేసుల పరిష్కారంపై వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలను అవగాహన కలిగిస్తున్నామని, అందులో భాగంగా బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణము నుండి బైక్ ర్యాలీని నిర్వహించామని తెలిపారు. 'మధ్యవర్తిత్వం–దేశం కోసం త్వరితగతిన కేసులు పరిష్కారానికి సమష్టిగా కృషి చేద్దామన్నారు. మధ్యవర్తిత్వం,వల్ల సత్వర ప్రయోజనం సమకూరుతుందని, ఖర్చులేనిది సామరస్య పూర్వక పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కొత్త పరిష్కారాలను–నివారణ మార్గాలు అందిస్తుందని, మధ్యవర్తిత్వ ప్రక్రియ రహస్యంగా ఉంచబడుతుందని తెలిపారు. ఏరకమైన ఆంక్షలు లేనటువంటిది, కక్షిదారులే నిర్ణయ కర్తలుగా ఉండేది,మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించిన వ్యాజ్యాలలో న్యాయస్థానాలకు చెల్లించిన రుసుము తిరిగి చెల్లించ బడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ అదనపు జిల్లా జడ్జి వై.శ్రీనివాసరావు,ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి ఐ.శ్రీనివాస మూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి బులికృష్ణ, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.రఘునాథ్,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనె సీతారాం,ప్రభుత్వ న్యాయవాది బి.జె.రెడ్డి,ప్యానల్ లాయర్లు, న్యాయవాదులు,సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు,సోషల్ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్లకు ఘన స్వాగతం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ నందు స్వర్ణాంధ్ర ఏ 2047 జీరో పోవర్టి పి4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకి మార్గదర్శులుగా నిలిచే ఇన్వెస్టర్స్తో సమావేశమైన జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు మందిరం వద్ద స్వాగతం పలికారు. ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు,జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు),ఇతర నాయకులు ఉన్నతాధికారులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు.

# పెదవేగి సొసైటీ అధ్యక్షులుగా తాతా సత్యనారాయణ ప్రమాణ స్వీకారం



**పెదవేగి,మేజర్న్యూస్ :** సీనియర్ నాయకులుగా తాతా సత్యనారాయణకు ఉన్న అర్హతకు ఇది తక్కువ స్థాయి పదవి అయినా పార్టీఇచ్చిన భాధ్యతల్ని గౌరవిస్తూ పదవి స్వీకరించినందుకు అభినందిస్తున్నానని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. తను ఎంపీటీసీగా ఉన్నప్పటి నుంచి ఎంతో ఆత్మీయ స్నేహితులని,చింతమనేని ఎలాంటి బాధ్యతలు అప్పగించిన,ఏ పదవి ఇచ్చినా వాటిని స్థాయిని చూడకుండా ఆ పదవికి న్యాయం చేసే విధంగా, ప్రజలకు సేవచేస్తూ పార్టీ బలోపేతానికి ఎల్లపుడు కృషి చేస్తానని హామీ ఇచ్చిన పెదవేగి సొసైటీ చైర్మన్ తాతా సత్యనారాయణ అన్నారు. డైరెక్టర్లుగా కొమ్మిన సతీష్, మరో డైరెక్టర్ గా పోతురాజు రాటాలు లను కార్యక్రమం ముఖ్య అతిథి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత,పెదపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈడుపుగంటి అనిల్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సొసైటీ సిబ్బందితో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవ శరీరానికి బయో మెడికల్ పదార్థాలు అనుకూలంగా ఉండాలి



**ఏలూరు,మేజర్న్యూస్ :** బయో మెడికల్ రంగంలో ఉపయోగించే పదార్థాలు మానవ శరీరానికి అనుకూలంగా ఉండాలి. ఈ పదార్థాలు చికిత్స,శస్త్రచికిత్స,పునరుద్ధరణ ప్రక్రియలకు సహాయపడాలి. బయో పాలిమర్స్,నానో మెటీరియల్స్,బయో కాంపోజిట్ అనేవి వివిధ వైద్య రంగాల్లో ఉపయోగపడుతుందని ప్రొఫెసర్ డి పాము అన్నారు . స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలలో భౌతిక, రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన అతిథి ఉపన్యాసంలో ఐఐటి గౌహతికి చెందిన ప్రొఫెసర్ డి.పాము పాల్గొని 'డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ మెటీరియల్స్ ఫర్ బయో మెడికల్ అప్లికేషన్స్' అనే అంశంపై ప్రసంగించారు. ఆయన పరిశోధనలో మెకానికల్,ఎలక్ట్రికల్, భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రము, జీవశాస్త్రము,నానో టెక్నాలజీని అనుసంధానము చేసి వినూత్న ప్లేట్స్ ను తమ ప్రయోగశాలలో తయారు చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీల రాణి,రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సి ఎ జ్యోతిర్మయి, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే శ్రీలత, అధ్యాపకులు,ద్వితీయ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.